
# ఇలాగే జరుగుతుంది

యండమూరి వీరేంద్రనాథ్



ప్రొఫెసర్ వ్యాస్ కుర్చీలో ఇబ్బందిగా కదిలి వాచీ చూసుకున్నాడు. అతడి చేతుల్లో ఒక పెద్ద కవరుంది. జాగ్రత్తగా గమనిస్తే అతడి చేతులు టెన్షన్‌తో వణకటం కనిపిస్తుంది

అతడి చేతిలోవున్న కవరులో నిక్షిప్తమై వుంది ఒక అపురూపమైన విషయం

అది బైటపడినమరుక్షణం యావత్ ప్రపంచం అతడికి నివాళులర్పిస్తుంది.

ప్రొఫెసర్ వ్యాస్ మళ్ళీ అసహనంగా వాచీచూసుకున్నాడు ఐదున్నర అయింది, ఒక్కరొక్కరే లోపలికి వెళ్ళివస్తున్నారు. విజిటర్స్ రూమ్ అది. వరుసగా కుర్చీలు వేసి వున్నాయి, అతడే చివరికిమిగిలేడు. అతడికి ఐదింటికి అప్పాయింట్‌మెంట్ ఇవ్వబడింది

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆఫీస్‌లో విజిటర్స్ రూమ్ అది రూమ్‌లోపలికి వెళ్తున్న వాళ్ళు ప్రెసిడెంట్‌ని కలుసుకోవటానికి వెళ్తున్నారు. వాళ్ళందరూ రెండునెలలముందే సరయిన టైమ్‌తోసహా అప్పాయింట్‌మెంట్ తీసుకున్నవాళ్ళు ఒక్కొక్కరికీ ఐదూ—పదీ, పదిహేనూ ఇలా అవసరాన్నిబట్టి సమయం కేటాయించబడింది.

వ్యాస్ మాత్రం తను కనుక్కున్నవిషయం ఆ ఫార్ములా కాగితాల కాపీ—మాల్గాడవలసిన పని వ్రాసిపంపగానే పదిరోజుల్లోవచ్చి కలుసుకొమ్మని జవాబువచ్చింది

అతడి ఫార్ములాని విదేశాలు తీసుకెళ్తాయనీ—గూఢచారులు వెంటబడ్తారనీ—ఇలాటి చౌకబారు డిటెక్టివ్ కథల భయంఏమీలేదు. మామూలుగానే ఢిల్లీ వచ్చాడు.

ఇచ్చినటైమ్‌కిప్రెసిడెంట్ భవనానికివెళ్లాడు. అక్కడ అతడి ఐడెంటిటీ పరిశీలింపబడింది.

ఇంకొద్దిక్షణాల్లో తను ప్రెసిడెంట్‌ని కలుసుకోబోతున్నాడుఅన్నభావం అతడిలో టెన్షన్‌ని కలగచేయటంలేదు తను కనుక్కున్నది ప్రపంచానికి వెల్లడికాబడ్తున్నది అన్నభావం అతడిలో వుద్వేగాన్ని కలగచేస్తున్నది

ఇంతలో పిలుపురావటంతో అతడు ఆలోచననుంచి తేరుకొని లోపలికివెళ్ళాడు లోపల సోఫాలో చాలా ఇన్‌ఫార్మల్‌గా కూర్చొని వున్నాడు ప్రెసిడెంట్. ప్రొఫెసర్ వ్యాస్‌ని చూసి నవ్వి కూర్చొమన్నట్టుచేయిచూపించేడు.

కొంచం సేపు మామూలు సంభాషణా, పరిచయాలూ జరిగేక వ్యాస్ ముందుకువంగి, "నేను .. నేను ఒకవిషయాన్ని కనుగొన్నాను" అన్నాడు వుద్వేగంగా. అతడి కంఠం వణుకుతూంది.

అయితే ప్రెసిడెంట్ మొహంలో ఆశించినంత వుద్వేగం కనపడలేదు. కానీ, వ్యాస్ ఆ సంగతి గమనించినట్టూ నవ్వి. "మీరు పంపించిన కాగితాలు మావాళ్ళు చదివి వివరించారు ప్రొఫెసర్. నాకు కొదిగా విషయంతెలిసింది" అన్నాడు "..........మీరు మిగతావిషయాలు చెప్పండి—"

వ్యాస్ గొంతు సవరించుకొని. "నికొటిన్" అన్నాడు "చాలామంది శాస్త్రజ్ఞులు నికొటిన్‌ని చాలా అపాయకరమైన వస్తువుగా భావిస్తారు. కానీ నికోటిన్ ఆల్కహాలు కొన్ని విపరీతమైన పరిస్థితుల్లోకలిసే ఒకరకమైన గ్లూకోజ్ తయారవుతుందని నేను కనుక్కొన్నాను"

"ఆవిషయం మీ రిపోర్టులో వ్రాసేరు."

"ఆ గ్లూకోజ్ ఒక మాత్ర పరిమాణంలో తీసుకుంటే మనిషి శరీరంలోకి అది ప్రవేశించేక కోటింగ్ ఏర్పరిస్తూపోతుంది గుండె, కాలేయం—ఊపిరితిత్తులు ఒకటేమిటి అన్ని అంగాలకీ అది భద్రతచేకూరుస్తుంది బ్రతికినంతకాలమూ ఆ కోటింగ్ అలానేవుంటుంది అంటే... అంటే .. ఇక మనిషికి అనారోగ్యం

ఈమాటలు చెప్తున్నప్పుడు వ్యాస్ మొహం ఒకరకమైన దీప్తితో వెలిగింది. ఎంతో శ్రమపడి ఒక గొప్పవిషయాన్ని కనుక్కున్నవాళ్ళు ఆ విజయంతాలూకు వివరాల్ని ప్రజలముందుపెట్టి వారు సంభ్రమంతో దాన్ని ఆశ్వాదించ బోతుంటే వచ్చే ఆనందం అది. చాలాగొప్పవిజయం



అన్నదే వుండదన్నమాట. కేన్సర్, క్షయ పక్షవాతం ఇలాటి రోగాల్ని మానవుడు మర్చిపోతాడు. చివరికి తలనొప్పి అంటే కూడా ఏమిటో వచ్చేతరానికి తెలీదు. అస్పత్రి అన్న పదం కేవలం డిక్షనరీల్లోనే మిగులుతుంది. ప్రతీ మనిషీ రెట్టించిన వుత్సాహంతో పని చేస్తాడు."

ఈమాటలు చెబుతున్నప్పుడు వ్యాస్ ముఖం ఒకరకమైన దీప్తితో వెలిగింది. ఎంతో శ్రమపడి ఒక గొప్పవిషయాన్ని కనుక్కున్నవాళ్ళు ఆవిజయంతాలూకు వివరాల్ని ప్రజలముందు పెట్టి వారు సంభ్రమంతో దాన్ని ఆశ్వాదించ

బోతుంటే వచ్చేఆనందం అది చాలాగొప్ప విజయం సాధించినవాళ్ళకే దాంట్లోవుండే ఆనందం తెలుస్తుంది.

వ్యాస్ చెప్పటం మొదలు పెట్టాడు "ఈ విషయం కనుకున్న వెంటనే నేను దీన్ని వెల్లడించలేదు ప్రెసిడెంట్! రెండు సంవత్సరాలు ప్రయోగాలు చేసేను. ఆ ప్రయోగం ఎవరి మీదో కాదు– నాభార్యమీదే. ఆమెకో టాబ్లెట్ ఇచ్చి– పరిశీలిస్తూ వచ్చాను. ఏ దుష్ఫరిణామమూ కలగలేదు అనుకున్నట్టే– ఏ వ్యాధీ ఆమెను చేరలేకపోయింది. ఐస్‌ముక్కలు తల మీద గంటలకొద్దీవుంచినా జలుబు చేయలేదు "

"–కాబట్టి ఇక మీరు చేయవలసిందల్లా ఒకటే. ఈ మాత్రని ప్రపంచానికి అందించటం.... నెలరోజుల్లో ప్రపంచంలోని ప్రతీ వ్యక్తీ ఈ మాత్రని ఒకదాన్ని వేసుకొనే ఏర్పాటు చేయటం– అంతే"

అమరత్వం సిద్ధించిన ఋషిలా సంతృప్తితో వెలిగిపోతున్న వ్యాస్ మొహంలోకి ప్రెసిడెంట్ నిర్లిప్తంగా చూసేడు.

"ఇదంత సులభం అని ఎందుకనుకుంటున్నారు మిస్టర్ వ్యాస్" తాపీగా అడిగిన ప్రశ్నకి ఉలిక్కిపడ్డాడు వ్యాస్

"ఏమిటి.. ఏమిటంటున్నారు మీరు?"

"చాలా గొప్ప విషయాన్ని. ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞుడూ కనుక్కోలేని విషయాన్ని మీరు కనుక్కొన్నారు మీకు నా అభినందనలు" అంటూ పక్కనున్న ఫైలు తీసుకొన్నాడు ప్రెసిడెంట్. తీసుకుంటూ అన్నాడు "మీ పరిశోధన తాలూకు వివరాలు అందగానే నేను కొన్ని వివరాలు అధికారుల నుంచి తెప్పించాను ఇదిగో అవి" అంటూ కాగితాలు పరిశీలిస్తూ అన్నాడు.

"మనదేశంలో ఉన్న ఆస్పత్రులు దాదాపు పది మిలియన్లు. యాభై లక్షల మందికన్నా ఎక్కువ డాక్టర్లున్నారు వీరు కాక ఆరెమ్పీలూ హోమియోపతీ వగైరా. ప్రొఫెసర్ వ్యాస్– నెలరోజుల తరువాత వీళ్ళందరూ ఏం చెయ్యాలి?"

అప్రతిభుడైన వ్యాస్ ఒకక్షణం మాట్లాడలేకపోయేడు ప్రెసిడెంట్ కొనసాగించేడు.

"సరే డాక్టర్ల సంగతి అలా వుంచండి– మందులు తయారుచేసే కంపెనీలు ఎన్ని మూతబడ్తాయి ఆ కార్మికులు అందరూ ఏమవుతారు? కోటిపైగావున్న మెడికల్ షాపులు– ఆపరేషన్ పరికరాలు తయారుచేసే కర్మాగారాలు– ఎక్స్‌రే యూనిట్లు– మొత్తం అంతా కలిపితే– దాదాపు యాభై కోట్ల మంది జనం తమ జీవనాధారాలు కోల్పోతారు వీరందర్నీ ఏం చెయ్యమంటారు మిస్టర్ వ్యాస్?"

"కానీ ఈ మాత్ర ఆకల్ని కూడా చంపేస్తుందా సర్ కేవలం విటమిన్‌మాత్రలుదాలు"

"అయితే మరీ కష్టం– రైతులూ– పిండిమరలూ– ఫుడ్ కార్పొరేషన్ ఉద్యోగస్తులూ– వీళ్ళందర్నీ ఏం చెయ్యాలి? చెప్పండి వ్యాస్?"

షాక్ తగిలినట్టూ నిశ్చేష్టుడయ్యాడు వ్యాస్ అతడు అనుకున్నదివేరు తన పరిశోధన గురించి చెప్పగానే ప్రెసిడెంట్ తనని ఆకాశానికి ఎత్తేస్తాడనుకున్నాడు నోబుల్ ప్రైజ్ గురించీ, ప్రజలు వెల్లువెత్తే బ్రహ్మరథాల గురించీ కలలుకన్నాడు ఈ నిరాసక్తతనిఅతడు కలలో కూడా ఊహించలేదు.

"మరిఇప్పుడు.... ఇప్పుడుఏంచెయ్యటం?"



## లేపు

మరో డాక్టరుదగ్గరకొచ్చింది పద్మ.

"ఏమ్మా! నీ దగ్గర ఆ డాక్టరుగారు ఇచ్చిన మందులు వున్నాయా?" అడిగాడు డా॥ అవతారం.

"లేవండి...." అంది పద్మ.

"పోనీ మందు చీటీలున్నాయా?"

"లేవండి...."

"మరి నీ దగ్గర ఏమున్నాయమ్మా?" విసుగ్గా అన్నాడు డా॥ అవతారం.

"ఆయన రాసిన ప్రేమలేఖలున్నాయండి...." మెల్లిగా అంది పద్మ

—కె. పుష్పావతి (గుంటూరు)

అని అడిగేడు తనలో తనే మాట్లాడుకొంటున్నట్టూ.

"ఈ వార్తని వెల్లడి చేయాటానికి కూడా వీల్లేదు వ్యాస్. అప్పుడు నా మీద చాలా వత్తిడులు కూడా వస్తాయి" అన్నాడు ప్రెసిడెంట్. "దీని గురించి జాగ్రత్తగా ఆలోచించాలి ఎకనమిక్ రివల్యూషన్ టోటల్‌షాక్ ల నుంచి ప్రపంచాన్ని ముందు రక్షించాలి. నెమ్మదినెమ్మదిగా ఈ మందుని ప్రవేశబెట్టాలి ఒక పద్ధతి ప్రకారం మెడికల్ కాలేజీలు మూసేసుకొంటూ రావాలి ఈ మాత్రల కోసం జనం విపరం తీసుకురాకుండా సెక్యూరిటీ ఏర్పాటుచేయాలి. మనిషి ఆరోగ్యంకన్నా దేశం సక్రమంగా నడవటం నాకు కావల్సింది"

పేపర్లు సర్దుకొని వ్యాస్ లేచేడు. ఇక మాట్లాడవలసిందేమీలేదు ప్రెసిడెంట్ కూడా లేచి షేక్‌హేండ్‌ఇస్తూ "కంగ్రాచ్యులేషన్స్ ప్రొఫెసర్. మీపేరు చరిత్రలో సువర్ణాక్షరాల్తో లిఖింపబడ్తుంది మానవజాతి భూమ్మీద వున్నంత కాలం మిమ్మల్ని మర్చిపోదు" అన్నాడు

"కానీ నాకొద్దిగా టైమ్ ఇవ్వండి. మీ మాత్ర ప్రతీ ఒక్కరికీ చేరేటందుకు కొంత టైమ్ కావాలి"


"ఎంత టైమ్ కావాలి మిస్టర్ ప్రెసిడెంట్?"

"యాభై సంవత్సరాలు—"

* *

ఎయిర్‌పోర్ట్ నుంచి టాక్సీలో ఇంటికొస్తున్నాడు వ్యాస్ అతడి మనసు కుతకుతలాడి

## ఆలస్యం వద్దు



పోతుంది అసలందుకనే ఈ మాత్ర తయారు చేసి అందరికీ పంచాలి అప్పుడు గానీ ఈ అధికారులకి బుద్ధిరాదు

టాక్సీ ఇంటిముందు ఆగింది.

దిగి, బ్రీఫ్ కేస్ తీసుకొని లోపలికి వెళ్ళాడు. ఇల్లంతా నిర్మానుష్యంగా వుంది. అతడు కొంచెం ఆశ్చర్యపడుతూ భార్యకోసం వెతికేడు ఆమె ఎక్కడా కనబడలేదు. బల్లమీద ఆమె పెట్టిన చీటీ మాత్రం కనబడింది.

"ప్రియమైన మీకు-

నేనిలా ఉత్తరం పెట్టి వెళ్ళిపోవటం ఆశ్చర్యంగా కనిపించవచ్చు కానీ నా తరఫునుంచి ఆలోచించండి మీతో వివాహమైన ఈ ముప్పై సంవత్సరాల్లో నేనేమి అనుభవించాను. మీకెప్పుడూ మీ పరిశోధనలూ- లెక్కలే నన్నో భార్యగా ఎప్పుడూ మీరు గుర్తించనేలేదు చివరికి మీ పరిశోధనకికూడా నేనే కావల్సివచ్చాను

అయితే మీకో అనుమానం రావొచ్చు ఇంతకాలం ఎందుకు కలిసివున్నానని ?

-ఇంకేం చెయ్యగలను ప్రొఫెసర్ వ్యాస్, స్త్రీగా పుట్టినందుకు- ఎవర్నో ఒకర్ని వివాహం చేసుకొని- ఆ భర్తనే దేముడిగా కొలవాల్సిన దౌర్భాగ్యం మాది మా రక్షణకోసం- మా ఆకలికోసం మిమ్మల్ని ప్రేమించాల్సివస్తోంది మీరు ఎంతకాదన్నా మీతోనే బ్రతకాల్సి వస్తుంది

కానీ ఈరోజు మీరిచ్చిన మాత్రతో నాలో ఇక ఆకలివుండదు. రోగభయంవుండదు, మరెందుకు మీతో కలసివుండటం ? వెళ్ళిపోతున్నాను—మీ భార్య

ప్రొఫెసర్ వ్యాస్ ఆ కాగితాల్ని బల్లమీద పెట్టి కుర్చీలో కూలబడ్డాడు చాలాసేపు నిశ్శబ్దంగా అలానే కూర్చొని వుండిపోయేడు

రాష్ట్రపతి ఎకనమిక్ రివల్యూషన్ గురించే ఆలోచించేడుకానీ సోషల్ కాన్సిక్వేన్సెస్ ఆలోచించలేదు. ఈ ప్రపంచంలో మనిషికీ మనిషికీమధ్య ఆప్యాయతలూ. ప్రేమా. అనురాగం అన్నీ 'ఆకలి' అనే పునాదిమీదే నిర్మింపబడ్డాయన్న మహత్తర విషయం అతడికి ఆక్షణం బోధపడింది.

అతడు నెమ్మదిగా తన పరిశోధన తాలూకు కాగితాలు చేతిలోకితీసుకున్నాడు.

ఆతరువాత వాటిని అగ్గిపుల్లతో వెలిగించాడు

❋

[కొసమెరుపు ఒక తమిళ మిత్రుడు చెప్పింది]


## విజ్ఞాన పోటీ నెం.5 త్వరపడండి!!

**ఫల్గుణా ఎంటర్‌ప్రైజెస్, మండపేట-533 308.**

రూ. 25,000లు. నగదు బహుమతులు గెలుపొందండి!

అల్ కరెక్టుకు : రూ. 18,000 లు.
ఒక తప్పుకు : రూ. 5,000 లు.
రెండు తప్పులకు : రూ. 2,000 లు.

ఎంట్రీ ఫీజు :-
1 ఎంట్రీ రూ. 2/-
10 ఎంట్రీలు రూ. 10/-
25 ఎంట్రీలు రూ. 20/-

### ముగింపు తేదీ 16-12-81
### ఫలితాలు : 24-12-81. ఆంధ్రపత్రిక డైలీలో.

ఆధారములు :

1 దేశంలో ఇది విలయతాండవం చేస్తున్నది
[బ్లాక్ మార్కెటింగ్/నిరుద్యోగం/లంచగొండితనం]
2 దేశంలో ఈమధ్య ఇవి ఎక్కువగా జరుగుచున్నవి.
[దోపిడీలు, మానభంగాలు/మతకలహాలు]
3 ఈ మధ్య దీని ధర విపరీతంగా పెరిగిపోయింది [సిమెంటు/పెట్రోలు/బంగారం]
4 ఇతన్ని తుపాకీతో కాల్చిచంపారు [కెన్నడీ, గాంధీజీ/సీతారామరాజు]
5 విలువైన లోహములలో ఇది ఒకటి. [ప్లాటినమ్/బంగారం/వెండి]
6. చెఱకు నుండి ఇది తయారగుతుంది [పంచదార/బెల్లం/ఆల్కహాల్]
7. ఈ మధ్య హిందువుల్లో కొంతమంది ఈ మతం పుచ్చుకొంటున్నారు
[క్రైస్తవ/ఇస్లాం/మహ్మదీయ]

నిబంధనలు:

1. ఆధారముల సహాయంతో మీరు కరెక్టు అని ఊహించిన జవాబులు వరుసగా తెల్లకాగితముపై వ్రాసి పంపండి 2 ఎక్కువ సంఖ్యలో ఎంట్రీలు పంపువారు పెర్ముటేషన్ సిస్టమ్‌న పంపవచ్చును 3 ఎంట్రీ ఫీజు M.O. ద్వారాగాని (లేదా) క్రాస్ చేయని I.P.O.ల ద్వారాగాని పంపాలి 4 I.P.O. లు "ఫల్గుణా ఎంటర్‌ప్రైజెస్ మండపేట"లో చెల్లునట్లుగా మాత్రమే వ్రాయాలి I. P. O.లపై ఇంకేమీ వ్రాయరాదు. 5. మీ ఎంట్రీలతో M.O. కట్టిన రశీదు (లేదా) క్రాస్‌చేయని I.P.O. లు జతచేయని (లేదా) ముగింపు తేదీతర్వాతవచ్చు ఎంట్రీలు ఈ పోటీలో చేర్చబడవు 6 ఒకరు ఎన్ని ఎంట్రీలైనా వ్రాసి ఒకే కవరులో పంపవచ్చును 7. విజేతలు ఎక్కువ మంది ఉన్న బహుమతులు సమంగా పంచబడును 8. స్టేట్ బ్యాంకు లాకర్సులో సీలు చేయబడిన కీసొల్యూషన్‌తో సరిపోలని ప్రతీమాటా ఒక తప్పుగా లెక్కించబడును 9 మీ ఎంట్రీలతోపాటు సొంత చిరునామా వ్రాసిన 35 పైసలు కవరు జతపర్చి పంపిన ఈ పోటీ తాలూకు విజేతల లిస్టు, పోటి నెం-6 అచ్చు ఎంట్రీలు పంపబడును

- మీ ఎంట్రీలు మనియార్డర్లు. క్రాస్‌చేయని I. P. O. లు వగైరాలన్నియు ఈ క్రింది అడ్రసుకు మాత్రమే పంపవలెను

**M/s. PHALGUNA ENTERPRISES**
**MANDAPETA-533 308 E. G. Dist., (A.P.)**

పోటీ నెం-4 కీ సొల్యూషన్ :- 1. వైద్యం. 2. ఎల్లోరా. 3 బర్మారి. 4 మంచి చిత్రాలు. 5. మొల్ల. 6. హోమియోపతి.

నిర్వహణ : **K. B. Kumar.**